www.nagaranijam.com
PRGI/RNI NO: APTEL/2013/54450




# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక
TELANGANA
నగర నిజం

సంపుటి : 13 | సంచిక :363 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 22 ఆదివారం, మార్చి 2026 | పేజీలు : 4+ | ₹ 3

Volume : 13 | Issue : 363 | Rangareddy | Editor : Yela.Purushotham | 22 Sunday , MARCH 2026 | Pages : 4 + | Price : 3/-

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## పెద్ద షాపూర్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు



- ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్
- పెద్ద షాపూర్ ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించిన ముస్లిం సోదరులు

**రాజేంద్రనగర్, మార్చి 21 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్ద షాపూర్ గ్రామంలో రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. రంజాన్ వేడుకలను పురస్కరించుకొని స్థానిక సర్పంచ్ దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు చెప్పారు.



శనివారం నాడు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని శంషాబాద్ మండలంలోని పెద్ద షాపూర్ వద్ద ఈద్గా వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ మహమ్మద్ గౌస్ బాయ్ తోపాటు ముస్లిం మైనార్టీ నేతలు ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో రంజాన్ పండుగను పురస్కరించుకొని మాజీ ఎంపిటిసి మహమ్మద్ గౌస్ బాయ్ తో పాటు గ్రామానికి చెందిన ముస్లిం మైనార్టీ నేతలకు సర్పంచ్ దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కుల మతాలకు అతీతంగా ప్రజలంతా సోదర భావంతో పండుగలు జరుపుకోవాలని సర్పంచ్ సునీత సత్యనారాయణ గౌడ్ పిలుపునిచ్చారు. మతసామరస్యానికి ప్రతీక గా పండుగలు నిలుస్తాయని పేర్కొన్నారు.



## డైరీ వినియోగంలో పెరుగుతున్న ధోరణి

- భారతీయ గృహాల్లో 'డైరీ బాస్కెట్' ట్రెండ్

భారతదేశంలో డైరీ వినియోగం కొత్త దశలోకి ప్రవేశిస్తూ గృహ పోషణలో కీలక పాత్ర పోషిస్తోంది. గోద్రెజ్ జెర్సీ విడుదల చేసిన లాక్టోగ్రాఫ్ నివేదిక ప్రకారం, దేశంలో 75.8 శాతం మంది భారతీయులు యాక్టివ్ డైరీ వినియోగదారులుగా ఉన్నారు.ప్రస్తుతం పాలు మాత్రమే కాకుండా పెరుగు, పనీర్, నెయ్యి, వెన్న, లస్సీ, యోగర్ట్, చీజ్ వంటి వివిధ పాల ఉత్పత్తులను వినియోగించడం గణనీయంగా పెరిగింది. దీంతో భారతీయ గృహాలు ఒకే ఉత్పత్తి నుంచి "డైరీ బాస్కెట్" అనే బహుళ ఉత్పత్తుల వినియోగ విధానానికి మారుతున్నాయి.నివేదికలో పేర్కొన్న వివరాల ప్రకారం, పెరుగు (80%), పనీర్ (76%), వెన్న (74%), నెయ్యి (71%) వినియోగంలో ముందంజలో ఉన్నాయి. వీటితో పాటు లస్సీ, చీజ్, యోగర్ట్, సంప్రదాయ పాల మిఠాయిలు కూడా విస్తృతంగా వినియోగంలో ఉన్నాయి. ప్రాంతాల వారీగా డైరీ వినియోగంలో భిన్నత్వం కనిపిస్తున్నప్పటికీ, దేశవ్యాప్తంగా పెరుగు ఒక సాధారణ ఆహారంగా స్థిరపడింది. దక్షిణాదిలో పెరుగన్నం, ఉత్తరాదిలో దహీ, రైతాగా విస్తృతంగా వినియోగంలో ఉంది. అలాగే పనీర్ కూడా దేశవ్యాప్తంగా శాఖాహార ప్రోటీన్ వనరుగా స్థానం సంపాదించింది.ఆధునిక జీవనశైలిలో భాగంగా స్మూతీలు, ప్రోటీన్ షేక్స్, కేఫ్ తరహా పానీయాలలో కూడా డైరీ వినియోగం పెరుగుతోంది. యువతలో ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై అవగాహన పెరగడంతో డైరీ ఉత్పత్తులు రోజువారీ ఆహారంలో మరింత ప్రాధాన్యం పొందుతున్నాయి. ఈ సందర్భంగా గోద్రెజ్ జెర్సీ మార్కెటింగ్ హెడ్ శంతను రాజ్ మాట్లాడుతూ, "భారతదేశంలో డైరీ వినియోగం ఒక గ్లాసు పాలు దశను దాటి బహుళ ఉత్పత్తుల దిశగా అభివృద్ధి చెందుతోంది. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా పోషకాహారం, రుచి, సౌలభ్యాన్ని అందించడం మా లక్ష్యం" అని తెలిపారు. మొత్తంగా చూస్తే, సంప్రదాయ ఆహారాల నుండి ఆధునిక జీవనశైలికి వరకు డైరీ ఉత్పత్తులు భారతీయుల జీవితంలో విడదీయలేని భాగంగా మారి, గృహ పోషణలో ముఖ్య పునాదిగా నిలుస్తున్నాయని ఈ నివేదిక స్పష్టం చేస్తోంది.

## త్రినయ ఆయుర్వేద హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే నవీన్ కుమార్ యాదవ్




**కుత్బుల్లాపూర్, 21 (నగర నిజం ప్రతినిధి):** హైదరాబాద్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన త్రినయ ఆయుర్వేద హాస్పిటల్‌ను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ కుమార్ యాదవ్ ఘనంగా ప్రారంభించారు. బంజారా హిల్స్‌లోని హుడా రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన ఈ హాస్పిటల్, సంప్రదాయ ఆయుర్వేద చికిత్సలను ఆధునిక సదుపాయాలతో సమన్వయం చేస్తూ ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆరోగ్య సంరక్షణలో ఆయుర్వేదానికి ప్రత్యేక స్థానం ఉందని, ఇటువంటి కేంద్రాలు ప్రజలకు సమగ్ర ఆరోగ్య సేవలు అందించడంలో కీలకంగా నిలుస్తాయని తెలిపారు. హాస్పిటల్‌లో అభ్యంగ, శిరోధార, నస్యం వంటి సంప్రదాయ చికిత్సలతో పాటు జీవనశైలి మార్గదర్శకాలు, నివారణ ఆరోగ్య సేవలు కూడా అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, వైద్యులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.



## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన గులాబీ నేత కొనమొల్ల శ్రీనివాస్





- పార్టీలకు అతీతంగా ముస్లిం నేతల ఇంటికి వెళ్లి పండుగ అభినందనలు తెలిపిన కొనమొల్ల శ్రీనివాస్
- శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించిన మైనార్టీ నేతలు

**రాజేంద్రనగర్, మార్చి 21 (తగరనిజం ప్రతినిధి):** రంజాన్ పండుగ నేపథ్యంలో రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ లో మతసామరస్యం వెల్లి విరిసింది. రాజకీయాలకు అతీతంగా నాయకులు ఒకరికొకరు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మరోవైపు బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా సీనియర్ నేత కొనమొల్ల శ్రీనివాస్ రాజకీయాలను పక్కనపెట్టి ముస్లిం మైనార్టీ నేతలతో పాటు, ఆ వర్గానికి చెందిన ప్రజలకు ఇంటింటికీ వెళ్లి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం నాడు రంజాన్ పండుగ నేపథ్యంలో శంషాబాద్ లో వివిధ పార్టీలకు చెందిన నేతలు మతసామరస్యాన్ని చాటారు. రాజకీయాలకు అతీతంగా మైనార్టీ నేతలు ఇళ్లకు వెళ్లి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా సీనియర్ నేత కొనమొల్ల శ్రీనివాస్ బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు మైనార్టీ నేతల ఇంటికి వెళ్లి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మహమ్మద్ నజీర్ బాయ్ ఇంటికి వెళ్లిన గులాబీ నేత కొనమొల్ల శ్రీనివాస్ తదితర బీఆర్ఎస్ పార్టీ నేతలు.... కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నేతలకు సైతం రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దీంతో శంషాబాద్ లో ఎటు చూసినా మతసామరస్యం వెల్లివిరిసింది.

### గులాబీ నేతలను ఘనంగా సన్మానించిన మైనార్టీ నేతలు


రంజాన్ పండుగను పురస్కరించుకొని తమకు శుభాకాంక్షలు చెప్పడానికి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు కొనమొల్ల శ్రీనివాస్, గుర్రం చిన్న అనంతరెడ్డి (చిన్న గోల్కొండ మాజీ సర్పంచ్), మంచర్ల శ్రీనివాస్, మంచర్ల మోహన్ రావు (పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షుడు), రాచమల్ల జయసింహా, మడుపతి పరమేశ్వరి నరేందర్, పెదిరిపాటి మురళి గౌడ్, రాచమల్ల రమేష్, మనీష్, రాపోలు వినయ్, సాయి తదితర నేతలను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. తమకు పండుగ శుభాకాంక్షలు తెలిపినందుకు వారికి కృతజ్ఞతలు చెప్పారు.



## పవిత్ర ఆరాధనలకు, క్రమశిక్షణకు, దాతృత్వానికి ప్రతీక రంజాన్



**నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 21:::** పవిత్ర ఆరాధనలకు, క్రమశిక్షణకు, దాతృత్వానికి ప్రతీక రంజాన్ అని ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, పేర్కొన్నారు. శనివారం రంజాన్ పండగ సందర్భంగా వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని ఖాంజపూర్ గుట్ట సమీపంలో గల ఆఇలేహదిస్ ఈద్గాలో, చెన్ గేష్ పూర్ ఈద్గాలోముస్లిం సోదరులతో కలిసి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ప్రార్థనలు చేశారు. ఈ సంధర్బంగా ముస్లీం సోదరులను ఆలింగనం చేసుకుంటూ "ఈద్ ముబారక్" అంటూ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ నర్సింలు, మున్సిపల్ వైస్ చైర్మన్ రజాక్, సీనియర్ నాయకులు అబ్దుల్ రాహుఫ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, పురుషోత్తంరావు, కౌన్సిలర్లు శ్రీకాంత్, రాము, మల్లేశం, రాజుగౌడ్, నాయకులు బంటు మల్లప్ప, అనిల్, అంకిత్, బిర్కట్ రఘు, పలువురు నాయకులు పాల్గొన్నారు.





## రంజాన్ పర్వదిన వేడుకల్లో పాల్గొన్న నందారం నరసింహా గౌడ్..





**నగర నిజం మార్చి 21** సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు నియోజకవర్గం అమీన్పూర్ ముస్లింలు అత్యంత పవిత్రంగా నిర్వహించుకునే రంజాన్ పర్వదినం పురస్కరించుకొని.. అమీన్పూర్, బీరంగూడ డివిజన్ల పరిధిలోని ముస్లిం సోదరులకు అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శ్రీ నందారం నరసింహా గౌడ్ ఈద్గాల వద్ద ముస్లిం సోదరులను కలుసుకొని ఈద్ ముబారక్ తెలిపారు. హాజరైన కొల్లూరి గోపాల్,ఇంద్రేశం గణేశ్వర్,అశోక్,మాజీ ప్రజా ప్రతినిధులు, మైనారిటీ మత పెద్దలు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులను కించపరిచిన గరికపాటి పై తక్షణ చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ డిమాండ్



**నగర నిజం మార్చి 21** సంగారెడ్డి: పేద విద్యార్థుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేసిన గరికపాటి నరసింహారావు పై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రోళ్ల మహేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ, ప్రవచనాల పేరుతో విద్యార్థులపై అసభ్యకరంగా, అవమానకరంగా మాట్లాడటం పూర్తిగా అమానవీయమని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులను "శోభనం పెళ్లికొడుకు"తో పోల్చడం విద్యార్థి లోకాన్ని అవమానించడమేనని అన్నారు. పేద పిల్లలు కేవలం కోడిగుడ్డు కోసమే బడికి వస్తున్నారని వ్యాఖ్యానించడం వారి పేదరికాన్ని ఎగతాళి చేయడమేనని విమర్శించారు. దేశవ్యాప్తంగా అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం విద్యార్థుల హాజరు పెరగడానికి, చదువు మానివేతలను తగ్గించడానికి, పౌష్టికాహార లోపాన్ని తగ్గించడానికి కీలక పాత్ర పోషిస్తున్నదని అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు కూడా ఈ పథకాన్ని అమలు చేయాలని ఆదేశించిన విషయాన్ని గుర్తు చేశారు. అలాంటి పథకాన్ని అవహేళన చేయడం గరికపాటి అజ్ఞానాన్ని, బాధ్యతారాహిత్యాన్ని సూచిస్తుందని అన్నారు. దేశంలో తల్లులు, పిల్లలు పెద్ద సంఖ్యలో పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న సమయంలో, విద్యార్థులకు అందించే గుడ్డును అవమానకరంగా వ్యాఖ్యానించడం ఆకలి, పేదరికాన్ని కించపరచడమేనని తీవ్రంగా ఖండించారు. విద్యార్థులకు ఉచిత భోజనం, పుస్తకాలు, యూనిఫాంలు అందించడం ప్రభుత్వం యొక్క బాధ్యత అని, దానిని "బిచ్చం"గా అభివర్ణించడం సిగ్గుచేటని పేర్కొన్నారు. కార్పొరేట్ సంస్థలకు ఇస్తున్న భారీ రాయితీలపై స్పందించని గరికపాటి, పేద విద్యార్థులకు అందించే భోజనంపై విమర్శలు చేయడం దుర్మార్గమని ఎస్ఎఫ్ఐ ఆరోపించింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, గరికపాటి నరసింహారావు పై తక్షణ చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది.


# పండుగలు మతసామరస్యానికి ప్రతీక





- చెక్కల ఎల్లయ్య ముదిరాజ్
- శంషాబాద్ (మం) పెద్ద షాపూర్ లో ఘనంగా రంజాన్ వేడుకలు
- ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన శంషాబాద్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్

**రాజేంద్రనగర్, మార్చి 21 (నగరనిజం ప్రతినిధి):** తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా పండుగలు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని శంషాబాద్ మండల్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ అభిప్రాయపడ్డారు. తెలంగాణలో హిందువులు ముస్లింలు అనాదిగా గంగా జమునా తెహజీబ్ లా కలిసిమెలిసి జీవించడం అభినందనీయమన్నారు. శనివారం నాడు పవిత్ర రంజాన్ వేడుకలను పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్ద షాపూర్ గ్రామానికి చెందిన ముస్లిం మైనార్టీ సోదరులు స్థానిక ఈద్గాలో కుటుంబ సమేతంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ సోదరులను కలిసిన శంషాబాద్ మండల్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్..... వారికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అల్లా (దేవుడి) దయతో ముస్లిం మైనార్టీల తో పాటు ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఎల్లయ్య ముదిరాజ్ ఆకాంక్షించారు. తెలంగాణలో తరతరాలుగా హిందువులు ముస్లింలు అన్నదమ్ముల్ల కలిసి మెలిసి జీవించడం సంతోషించదగ్గ విషయమని పేర్కొన్నారు. రంజాన్ తో పాటు పండుగలు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ అభిప్రాయపడ్డారు. పెద్ద షాపూర్ గ్రామంలో హిందువులు ముస్లింలు కుల మతాలకు అతీతంగా అందరూ అన్నదమ్ముళ్ల కలిసిమెలిసి జీవించడం సంతోషించదగ్గ పరిణామం అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టిన విషయాన్ని ఎల్లయ్య ముదిరాజ్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం మైనార్టీస్ నేతలు మౌళి (అబ్దుల్ అన్నన్), మహమ్మద్ జావేద్, మహమ్మద్ సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.



# శంషాబాద్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు





- ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు జెల్లపల్లి నరేందర్, గడ్డం శేఖర్ యాదవ్, సంజయ్ యాదవ్
- ఈద్గా వద్ద భారీ భద్రతా చర్యలు చేపట్టిన ఆర్జీఐఏ పోలీసులు

**రాజేంద్రనగర్, మార్చి 21 (నగరనిజం ప్రతినిధి):** గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ పరిధిలోని శంషాబాద్ లో రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని నెలరోజులపాటు ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులు.... శనివారం నాడు శంషాబాద్ లోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మరోవైపు ఈద్గా వద్ద ముస్లిం మైనార్టీ సోదరులను కలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్, శంషాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ తదితర నేతలు.... వారికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని గడిచిన నెలరోజులుగా ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు చేపట్టారు. ఈ నేపథ్యంలో శనివారం నాడు రంజాన్ పండుగ ను పురస్కరించుకొని శంషాబాద్ మండల కార్యాలయం వెనకాల గల ఈద్గా వద్ద కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అదేవిధంగా తమ పూర్వీకుల సమాధుల వద్ద పుష్పగుచ్ఛం ఉంచి వారి పవిత్ర ఆత్మ శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ వేడుకలను పురస్కరించుకు రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్, శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్, శంషాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్, పార్టీ సీనియర్ బొబ్బిలి కృష్ణయ్య ముదిరాజ్, శ్రీధర్ యాదవ్, మనీ కులకర్ణి,ఎన్.ఎస్.యు.ఐ శంషాబాద్ పట్టణ అధ్యక్షుడు మణికంఠ యాదవ్, బాలస్వామి, తిరుపతి అభిషేక్ యాదవ్, అంకిత్ రాయ్, మనోహర్ యాదవ్, రాహుల్ తదితర నేతలు ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అల్లా దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని నరేందర్, గడ్డం శేఖర్ యాదవ్, సంజయ్ యాదవ్ ఆకాంక్షించారు. పండుగలు మతసామరస్యానికి ప్రతీక వంటివని, హిందూ ముస్లిం సోదరులు మతసామరస్యంతో మెలగడం సంతోషించదగ్గ పరిణామం అని వారు పేర్కొన్నారు. రంజాన్ పండుగ నేపథ్యంలో శంషాబాద్ లోని ఈద్గా వద్ద ముందస్తు చర్యగా పోలీసులు గట్టి



భద్రతా చర్యలు చేపట్టారు. శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్ ఆదేశాల మేరకు ఏసీపీ శ్రీకాంత్ గౌడ్,సీఐ సంజీవ, ఎస్ఐలు శ్రీధర్, అశోక్ కుమార్ సారథ్యంలో పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు కూడా ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్





- మతసామరస్యంతో మెలగాలని పిలుపునిచ్చిన మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ ముదిరాజ్

**రాజేంద్రనగర్, మార్చి 21 (నగరనిజం ప్రతినిధి):** విభేదాలకు తావు లేకుండా హిందువులు ముస్లింలు మతసామరస్యంతో మెలగాలని శంషాబాద్ మండల్ పెద్ద షాపూర్ మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. రంజాన్ పవిత్ర మాసం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. శనివారం నాడు రంజాన్ పండుగను పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని ముస్లిం మైనార్టీ సోదరులకు మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరులతో ఆలింగనం చేసుకొని అభినందనలు తెలిపారు. రంజాన్ పండుగ తో పాటు హిందువులు క్రైస్తవులు జరుపుకునే పండుగలు మతసామరస్యానికి వేదికగా నిలుస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలు కుల మతాలకు అతీతంగా సోదర భావంతో మెలగాలని చంద్రశేఖర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. రంజాన్ పండుగ నేపథ్యంలో పెద్ద షాపూర్ లోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ముస్లిం మైనార్టీ సోదరులు.... మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ ను కలిసి శుభాకాంక్షలు చెప్పారు.

# ఉగాది వేళ ఆరెపల్లిలో క్రీడా సందడి క్రికెట్ టోర్నమెంట్‌కు శ్రీకారం





- సొంటి చంద్రశేఖర్ రెడ్డి

**ఎల్బీనగర్, మార్చి 21 (నగర నిజం):** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆరెపల్లి గ్రామంలో క్రీడా ఉత్సాహం వెల్లివిరిసింది. గ్రామ యువత ఆధ్వర్యంలో నిర్వహించిన "ఆరెపల్లి ప్రీమియర్ లీగ్" క్రికెట్ టోర్నమెంట్‌ను చైతన్యపురి టీఆర్ఎస్ సీనియర్ నాయకులు సొంటి చంద్రశేఖర్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, పోటీ భావనను పెంపొందిస్తాయని తెలిపారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి కూడా క్రీడలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో ఇలాంటి పోటీలు నిర్వహించడం ద్వారా ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రారంభోత్సవానికి గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాభిమానులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# పటాన్‌చెరులో ఘనంగా రంజాన్ వేడుకలు

**నగర నిజం మార్చి 21** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పట్టణ పరిధిలో రంజాన్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. పటాన్ చేరు మైనార్టీ నాయకులు ఇజాజ్ పాషా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మికత, సోదరభావానికి ప్రతీకగా నిలిచింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, కార్మిక నాయకులు నర్ర బిక్షపతి, ఎం.డి.ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ పృథ్వీరాజ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ,





సమాజంలో శాంతి, ఐక్యత, సహనం మరింత బలపడాలని ఆకాంక్షించారు. రంజాన్ మాసం మనుషుల మధ్య ప్రేమ, దయ, సహకారం పెంపొందించే పవిత్ర సమయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు, స్థానిక ప్రజలు పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి పరస్పరం శుభాకాంక్షలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో గంప ఆంజనేయులు, నాగసాని రమేష్, నాగసాని నాగరాజు, గోవుల అశోక్, మహమ్మద్ ఇక్బాల్ పాషా, మండపం ఆంజనేయులు, నాగసాని నరేందర్, కోటముల రాజు, రిపోర్టర్ విజయ్ కుమార్, బేకరీ ఇక్బాల్, తదితరులు పాల్గొన్నారు.





# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ నిర్మాణానికి సహకరించాలి



- ఏప్రిల్ నెలలో కనీవినీ ఎరుగని రీతిలో జాతర ఉత్సవాలు
- శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జాతర ఉత్సవాలు విజయవంతం చేయాలి
- శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ దాయి నరేష్ యాదవ్

**ఇబ్రహీంపట్నం, మార్చి 21 ( నగరనిజం ) :** ఇబ్రహీంపట్నం మండలం పోచారం - కర్ణంగూడ గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయ నిర్మాణానికి దాతలు సహకరించాలని ఆలయ కమిటీ చైర్మన్ దాయి నరేష్ యాదవ్ కోరారు. శనివారం ఈ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ నిర్మాణానికి పోచారం గ్రామ సర్పంచ్ తాళ్ళపల్లి వెంకటేష్ రూ.2 లక్షలు, ఉపసర్పంచ్ మైలారం మీనా - కృష్ణ రూ.30 వేలు, వార్డు సభ్యులు గోరిగే కుమార్ రూ.50 వేలు, గోరిగే రమేష్ రూ.25 వేలు, బండి వినోద్ కుమార్ రూ.11 వేలు, తుమ్మటీ శిరీష - సురేష్ రూ.11 వేలు, చింతాకుల కవిత - శివ రూ.21 వేలు, బండి చిన్న సత్తయ్య రూ.20 వేలు, పులకంటీ రణవీర్ రెడ్డి రూ.21 వేలు, ఈర్లపల్లి దీపిక - మల్లేశ్ రూ.20 వేలు, తాళ్ళపల్లి వసంత - కుమార్ రూ.20 వేలు, తదితరులు ఆలయ నిర్మాణానికి సహకరించినట్లు చైర్మన్ దాయి నరేష్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ దాయి నరేష్ యాదవ్ మాట్లాడుతూ... ఆలయ నిర్మాణానికి విరాళాలు అందజేసిన గ్రామపంచాయతీ పాలకవర్గ కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు సుఖ,సంతోషాలను, అష్టైశ్వర్యాలను కలగజేయాలని కోరినట్లు తెలిపారు. ఆ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులు ఆ కుటుంబ సభ్యులపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం భవిష్యత్తులో ఆర్థికంగా ఉన్నతంగా ఎదగాలని, మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని కోరారు. ఆలయ నిర్మాణానికి కర్ణంగూడ గ్రామ ప్రజలు, దాతలు, గ్రామస్థులు, ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఆలయ పున:నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన వారికి ఆ లక్ష్మీ నరసింహ స్వామి చల్లగా చూస్తాడని తెలిపారు. జాతర ఉత్సవాల నాటికి ఆలయ నిర్మాణం పూర్తికానున్నట్లు తెలిపారు. ఏప్రిల్ నెలలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జాతర ఉత్సవాలు కనివిని ఎరుగని రీతిలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జాతర ఉత్సవాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జాతర ఉత్సవాల విజయవంతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం ఆలయ కమిటీ తరఫున చైర్మన్ గ్రామ సర్పంచ్ తాళ్ళపల్లి వెంకటేష్, ఉపసర్పంచ్ మైలారం కృష్ణ, వార్డు సభ్యులను శాలువాలతో సన్మానించి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు తాళ్ళపల్లి చిన్న, ఆలయ కమిటీ సభ్యులు బోదాసు శ్రీనివాస్, కమిటీ సభ్యులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## '23' న పాదయాత్రను జయప్రదం చేయండి



**ఇబ్రహీంపట్నం, మార్చి 21 ( నగరనిజం ) :** భూ సమస్యలు, ఇండ్ల స్థలాల సమస్యల పరిష్కారానికి ఈ నెల 23న సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం నుండి కలెక్టరేట్ వరకు నిర్వహిస్తున్న పాదయాత్రను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పి.అంజయ్య కోరారు. శనివారం యాచారం మండలం ధర్మన్నగూడ గ్రామంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ధర్మన్నగూడం టూ పెత్తుల్ల వరకు బీటీ రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఎమ్మెల్యేలకు, అధికారులకు విన్నవించినా ఫలితం శూన్యం అన్నారు. అదేవిధంగా గ్రామంలో ప్రభుత్వం కొంతమంది రైతులకు బాండేడ్ లేబర్స్ కు భూములు ఇచ్చిందని, కానీ ఇప్పటికీ పట్టాలు చేయడం లేదన్నారు. మీసేవాలో దరఖాస్తు పెట్టుకున్న పరిష్కారం కావడం లేదని వాపోయారు. గ్రామంలో విద్యుత్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలన్నారు. కాబటి భూ సమస్యలు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, తదితర సమస్యల పరిష్కారానికి 23న తలపెట్టిన పాదయాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు బాలరాజ్, మాజీ సర్పంచ్ భాషయ్య, సీపీఐ(ఎం) పార్టీ శాఖ కార్యదర్శి రమేష్, నాయకులు పాండు, మండల గోపాలకృష్ణ, కృష్ణ, నర్సింహ, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం

- మొబైల్ యజమానికి తిరిగి అందజేత



**మెదక్ బ్యూరో: నగర నిజం :** నర్సాపూర్ చౌరస్తా సమీపంలో ఓ వ్యక్తి మొబైల్ ఫోన్ పోగొట్టుకోగా, దానిని గుర్తించిన స్థానికులు మానవత్వంతో తిరిగి యజమానికి అందజేశారు. కేశవ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్జీవో అధ్యక్షుడు శివ గౌడ్, జర్నలిస్టులు స్వామి, నగేష్,నవీన్,అలాగే టీ స్టాల్ నాగరాజ్ కలిసి ఆ మొబైల్‌ను సురక్షితంగా ఉంచి, అందులో ఉన్న ఫోన్ నంబర్లకు సంప్రదించి అసలు యజమానికి అప్పగించారు. ఈ ఘటన స్థానికంగా మంచి ప్రశంసలు అందుకుంది. సమాజంలో మానవత్వం ఇంకా బతికే ఉందని వారు నిరూపించారు.

## రంజాన్ లౌకికవాదానికి, మత సామరస్యానికి ప్రతీక



**మొయినాబాద్, మార్చి 21 (నగర నిజం):** రంజాన్ పండుగ లౌకికవాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని మైనార్టీ సీనియర్ నాయకుడు సలీంఖాన్ పేర్కొన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం ముస్లీం సోదరులు మసీదులు, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉదయం నుంచే మసీదు, ఈద్గాల వద్దకు వచ్చిన ముస్లిం సమూహికంగా ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహ్మద్ ప్రవక్తను స్మరించుకున్నారు. మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో సలీంఖాన్ పాల్గొని ప్రార్థనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ గంగా జమునా తెహజీబ్కు తెలంగాణ ప్రతీకన్నారు. రంజాన్ పండుగ లౌకికవాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని, ఈ మాసంలో ముస్లింలు చేసే ప్రార్థనలు, దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా మసీదుల వద్ద సందడి వాతవరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ముస్లీం మతగురువు మహ్మద్ ఖయ్యుం, అజీ, పలువురు ముస్లీం పెద్దలు, హిమాయత్నగర్ లోని పలు ముస్లిం లు పాల్గొన్నారు.

## రంజాన్ పవిత్రమైన పండుగ కేతిరెడ్డిపల్లి సర్పంచ్ గోడుగు యాదయ్యముదిరాజ్



**మొయినాబాద్,మార్చి 21 (నగర నిజం):** రంజాన్ ముస్లీంలకు పవిత్రమైన పండుగ అని కేతిరెడ్డిపల్లి సర్పంచ్ గోడుగు యాదయ్యముదిరాజ్, మాజీ సర్పంచ్లు గొటికే రమేష్, మోత్కుపల్లి కృష్ణారెడ్డిలు పేర్కొన్నారు. శనివారం రంజాను పురస్కరించుకోని కేతిరెడ్డిపల్లి, ఎల్కగూడ, చందానగర్ ఆయా గ్రామాల్లో ముస్లీం సోదరులు ఉదయం ప్రార్ధన మందిరాల వద్ద ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం హింధుముస్లీం తారతమ్యం లేకుండా అందరితో కలిశారు. రంజాన్ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. కేతిరెడ్డిపల్లి గ్రామంలో ముస్లీం మతపెద్దలను సర్పంచ్ గోడుగు యాదయ్య, గోటికే రమేష్, దారెడ్డి కృష్ణారెడ్డి, మోత్కుపల్లి కృష్ణారెడ్డి, వంశీరెడ్డిలు ఘనంగా సన్మానించారు. వారికి స్వీట్లు పంచిపెట్టారు. సర్పంచ్ ఏర్పాటు చేసిన రంజాన్ వేడుకల్లో గ్రామ నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొని ఒకరినొకరు కలుసుకున్నారు. కులమతాలకు అతీతంగా రంజాన్ పండుగను జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.

## రాగ్స్ ఓవెన్ ట్రీట్స్ కేఫ్ అండ్ బేకరీ ఘన ప్రారంభం హస్తినాపురంలో కొత్త రుచుల సందడి



**ఎల్బీనగర్, మార్చి 21 (నగర నిజం):** ఎల్‌బీ నగర్ నియోజకవర్గంలోని హస్తినాపురం డివిజన్‌లో ఫుడ్ లవర్స్‌కు మరో కొత్త చిరునామా సిద్ధమైంది. రుచుల ప్రపంచంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తూ "రాగ్స్ ఓవెన్ ట్రీట్స్ కేఫ్ అండ్ బేకరీ" ఘనంగా ప్రారంభమైంది. ఈ కేఫే మరియు బేకరీని ముఖ్య అతిథిగా హాజరైన హస్తినాపురం డివిజన్ బీఆర్ఎస్ నాయకులు ఈశ్వర్ యాదవ్, నిర్వాహకులు ప్రవీణ్ రెడ్డి, జినీష్ నాయర్‌లతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ కేఫేలో తాజా కేక్స్, పేస్ట్రీస్, కుకీస్‌తో పాటు రుచికరమైన కాఫీ మరియు ఫాస్ట్ ఫుడ్ ఐటమ్స్ అందుబాటులో ఉంటాయని తెలిపారు. యువతకు, కుటుంబ సభ్యులకు ఇది ఒక మంచి హ్యాంగౌట్ స్పాట్‌గా నిలవనుందని అన్నారు. యాజమాన్యం మాట్లాడుతూ, తమ కస్టమర్లకు ఉత్తమమైన రుచులు మరియు నాణ్యతను అందించడం తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికీ సరికొత్త అనుభవాన్ని అందించాలనే ఉద్దేశంతో ఈ కేఫేను ప్రారంభించినట్లు తెలిపారు. స్థానిక ప్రజలు కూడా ఈ కొత్త కేఫే ప్రారంభాన్ని ఆనందంగా స్వాగతించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షులు ఎరుకల మల్లేష్ గౌడ్‌తో పాటు ఇతర నాయకులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిట్కుల్‌లో వెల్లివిరిసిన మత సామరస్యం

- రామాలయ ప్రాంగణంలో ముస్లిం సోదరులకు నీలం మధు రంజాన్ శుభాకాంక్షలు...
- అరుదైన ఘటనకు చిట్కుల్ గ్రామం వేదిక అవ్వడం సంతోషకరం : నీలం..





**నగర నిజం మార్చి21** సంగారెడ్డి జిల్లా కులం, మతం ఏదైనా మానవత్వం ఒక్కటేనని, భారతీయులందరూ సోదరభావంతో మెలగాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం రంజాన్ పండుగ పురస్కరించుకుని చిట్కుల్ మైనార్టీ సోదరులు నీలం మధు ముదిరాజ్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఒక అరుదైన ఘటన కు చిట్కుల్ గ్రామం వేదికగా నిలిచింది. నీలం మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో చిట్కుల్‌లో జరుగుతున్న నూతన శ్రీ రామచంద్రస్వామి ఆలయ ప్రతిష్టా కార్యక్రమాలు జరుగుతున్న వేదిక వద్ద పూజా పనుల్లో నిమగ్నమై ఉన్న నీలం మధును పవిత్ర రంజాన్ పర్వదినాని పురస్కరించుకుని స్థానిక ముస్లిం సోదరులు మర్యాదపూర్వకంగా కలిశారు. హిందూ ధర్మ సంప్రదాయాల ప్రకారం దేవాలయ ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్న తరుణంలో సంప్రదాయ దుస్తులలో ఉన్న నీలం మధు వద్దకు ముస్లిం సోదరులు చేరుకోవడం మత సామరస్యానికి అద్దం పట్టింది. వారిని సాదరంగా ఆహ్వానించిన నీలం మధు, ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ, పండుగలు ఏవైనా అవి మనుషుల మధ్య దూరాన్ని తగ్గించి, ప్రేమాభిమానాలను పెంచేవిగా ఉండాలని ఆకాంక్షించారు. ఒకవైపు రామాలయ పునఃప్రతిష్ట జరుగుతుండగా, అదే సమయంలో ముస్లిం సోదరులు వచ్చి రంజాన్ శుభాకాంక్షలు పంచుకోవడం గంగా-జమునా తెహజీబ్‌కు నిదర్శనమని ఆయన కొనియాడారు. భక్తి మార్గాలు వేరైనా లక్ష్యం ఒక్కటేనని, అందరూ కలిసిమెలిసి ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. దేవాలయ ప్రాంగణంలో చోటుచేసుకున్న ఈ ఆత్మీయ కలయిక స్థానికుల్లో అమితమైన ఆనందాన్ని నింపింది. రాజకీయాలకు అతీతంగా, అందరినీ కలుపుకుని పోయే నీలం మధు తీరును గ్రామస్తులు, ముస్లిం పెద్దలు ప్రశంసించారు ఈ కార్యక్రమంలో స్థానిక మైనారిటీ సోదరులు, ఆలయ నిర్వాహకులు, కాలనీ వాసులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక రంజాన్

- బీఆర్ఎస్ రాష్ట్ర నేత మంచర్ల శ్రీనివాస్
- శంషాబాద్‌లో ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన గులాబీ నేతలు
- మతసామరస్యంతో మెలగాలని పిలుపునిచ్చిన గులాబీ నేత మంచర్ల శ్రీనివాస్



**రాజేంద్రనగర్, మార్చి 21 (నగరనిజం ప్రతినిధి):** రంజాన్ పండుగ మతసామరస్యానికి ప్రతీక అని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత, నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మంచర్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. కుల మతాలకు అతీతంగా అందరూ మతసామరస్యంతో మెలగాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం నాడు రంజాన్ పండుగను పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత మంచర్ల శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు కొనమొల్ల శ్రీనివాస్, మంచర్ల మోహన్ రావు (పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షుడు), మదుపతి పరమేశ్వరి నరేందర్, రాచమల్ల జయసింహ తదితర నేతలు శంషాబాద్ లోని పలువురు ముస్లిం మైనార్టీ నేతలకు, ప్రజానీకానికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన గులాబీ నేత మంచర్ల శ్రీనివాస్..... తెలంగాణలో హిందువులు, ముస్లింలు సోదర భావంతో మెలగడం అభినందనీయమన్నారు. రంజాన్ తో పాటు హిందువులు క్రైస్తవులు నిర్వహించుకునే వివిధ పండుగలు మతసామరస్యాన్ని చాటుతాయని శ్రీనివాస్ పేర్కొన్నారు. సమాజంలో ప్రజల మధ్యన ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి ఇలాంటి పండుగలు ఎంతగానో దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గులాబీ పార్టీ నేతలు మురళి గౌడ్, పెట్రోల్ సాయి గౌడ్, రమేష్, మహేష్, శివ, రాపోలు వినయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్‌లో అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల దాడులు

- 3 ట్రాక్టర్లు, 1 హిటాచీ పట్టివేత - ఇసుక డంపు సీజ్
- సంబంధితులపై కేసులు నమోదు -కఠిన చర్యలు హెచ్చరిక



**మెదక్ బ్యూరో :నగర నిజం : తూప్రాన్ పట్టణం** తూప్రాన్ పట్టణ పరిధిలోని కిష్టాపూర్ మరియు గౌడిగూడెం శివార్లలో అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్నట్లు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో కిష్టాపూర్ శివార్లలో 2 ట్రాక్టర్లు, గౌడిగూడెం శివార్లలో 1 ట్రాక్టర్ మరియు 1 హిటాచీ అక్రమంగా ఇసుక తరలిస్తూ ఉండగా పట్టుబడ్డాయి. అదేవిధంగా, ఒక ఇసుక డంపును గుర్తించి రెవెన్యూ అధికారులకు సమాచారం అందించి సీజ్ చేయించారు. పట్టుబడిన వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించి, సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని, ప్రజలు ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఇవ్వాలని పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది.

# అందాల కాశ్మీరంలో శంషాబాద్ యువత సందడి

## కాశ్మీర్ మంచు కొండల్లో సేద తీరుతున్న సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి, సినీ నటుడు ఇంద్రసేన్

- కాశ్మీర్‌ను భూతల స్వర్గంతో పోల్చిన సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి
- మంచు వర్షంలో తడిసి ముద్దవుతున్న పర్యాటకులు
- పర్యాటకులను కట్టిపడేస్తున్న కాశ్మీర్ సోయగాలు

**రాజేంద్రనగర్, మార్చి 21 (నగరనిజం ప్రతినిధి):** భూతల స్వర్గం కాశ్మీర్ పర్యాటకుల సందడితో కిటకిటలాడుతోంది. కాశ్మీర్ కొండల్లో కురుస్తున్న మంచు వర్షంలో తడిసి ముద్ద అవుతున్న పర్యాటకులు భూతల స్వర్గం అందాలతో తన్మయత్వం పొందుతున్నారు. తెలంగాణలో వేసవి తాపం మొదలు కావడంతో రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ కు చెందిన ప్రముఖ సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి, సినీ నటుడు ఇంద్రసేన్ అలియాస్ బోద్ధం ఇంద్ర తో పాటు పల్లె బాలేశ్వర్ భూతల స్వర్గంలో మునిగి తేలుతున్నారు. పాల నురగ లాంటి మంచు వర్షంలో తడుస్తూ ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్నారు. దేశవ్యాప్తంగా వేసవికాలం మొదలు కావడంతో ఉక్క పూతతో అల్లాడుతున్న జనం అప్పుడే శీతల ప్రాంతాలకు క్యూ కడుతున్నారు. ఊటీ, కేరళ లోని మున్నార్ ప్రాంతాలకు తరలి వెళ్తున్న వారు కొందరైతే..... మరికొందరు మంచు కొండల్లో విహరించడానికి.మంచు



అందాలను ఆస్వాదించడానికి గాను భూతల స్వర్గం కాశ్మీర్, కుల్లు మనాలికి బయలు దేరుతున్నారు. ఈ నేపథ్యం లో రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ కు చెందిన ప్రముఖ సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి, సినీ నటుడు ఇంద్రసేన్ తో పాటు వారి స్నేహితుడు పల్లె బాలేశ్వర్ తదితరులు కాశ్మీర్ యాత్రకు వెళ్ళారు. మార్చి నెల వేసవి కాలం ప్రారంభ దశ కావడం తో భూతల స్వర్గం కాశ్మీర్ లోయ మంచు దుప్పిట్లో దూరిపోయింది. పాల నురగ లాంటి మంచు వర్షంలో తడుస్తూ పర్యాటకులు మై మరచిపోతున్నారు. కాశ్మీర్ లో పర్యటిస్తున్న శంషాబాద్ యువకులు సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి, సినీ నటుడు ఇంద్రసేన్, పల్లె బాలేశ్వర్ మంచు వర్షంలో తడుస్తూ సమ్మర్ వెకేషన్ ను ఎంజాయ్ చేస్తున్నారు.



### కాశ్మీర్ భూతల స్వర్గం - కందకట్ల సిద్దు రెడ్డి

వేసవి తాపం నుండి ఉపశమనం పొందడానికి కాశ్మీర్ లో పర్యటిస్తున్న శంషాబాద్ వాసి, సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి... కాశ్మీర్ ను భూతల స్వర్గంతో పోల్చారు. కాశ్మీర్ లోయలో ఎటు చూసినా మంచు వర్షం కురుస్తోందని, మంచు వర్షంలో తడుస్తూ ఎంజాయ్ చేయడం జీవితంలో మరిచిపోలేని అనుభూతి అని ఆయన పేర్కొన్నారు. కాశ్మీర్ ప్రాంతం పర్యాటకులకు స్వర్గధామం లాంటిదని కందకట్ల సిద్దు రెడ్డి అభిప్రాయపడ్డారు. మనిషి జీవితంలో ఒక్కసారి అయినా కాశ్మీర్ అందాలను తిలకించాల్సిందేనని చెప్పారు. స్నేహితులతో కలిసి కాశ్మీర్ లో పర్యటించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని సిద్దు రెడ్డి వ్యాఖ్యానించారు.







## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు చెప్పిన కమ్యూనిస్టు నేతలు

- రంజాన్ వేడుకల్లో పాల్గొన్న సీపీఐ రాష్ట్ర నేత పానుగంటి పర్వతాలు, మండల కార్యదర్శి నర్రాగిరి

**రాజేంద్రనగర్, మార్చి 21 (నగరనిజం ప్రతినిధి):** రంజాన్ పండుగను పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ కు చెందిన ముస్లిం మైనార్టీ సోదరులకు పలువురు భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర, జిల్లా స్థాయి నేతలు శుభాకాంక్షలు చెప్పారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు, శంషాబాద్ మండల పార్టీ కార్యదర్శి నర్రాగిరి తదితర నేతలు సీనియర్ నేతలు మామ జుబేర్ మహమ్మద్ ఇంతియాజ్, ఉమర్ జాయిన్, మహమ్మద్ మక్బూల్ నివాసాలకు వెళ్లి వారికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు చెప్పారు. శంషాబాద్ తో పాటు బండ్లగూడ దర్గా, ఎల్బీనగర్, రాజేంద్రనగర్ పరిధిలోని



బండ్లగూడ కాళీ మందిర్ తదితర ప్రాంతాల్లో పర్యటించిన సీపీఐ నేతల బృందం.... ముస్లిం మైనార్టీ సోదరులను వారి వారి ఇళ్లకు వెళ్లి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు..... మతసామరస్యానికి ప్రతీక గా నిలిచే రంజాన్ పండుగలో తాము పాలు పంచుకోవడం



పట్ల ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణలో హిందువులు, ముస్లిం సోదరులు అనాదిగా సోదర భావంతో మెలుగుతారని పర్వతాలు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన పానుగంటి పర్వతాలు.... దేవుడి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు ప్రవీణ్ కుమార్ గౌడ్, రాజేందర్ గౌడ్, రవి నాయక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మంద లింగం మరణించడం ఎంతో బాధాకరం



- మంద లింగం మరణం దళిత ఉద్యమానికి తీరని లోటు
- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అల్లంపల్లి నర్సింహ



**ఇబ్రహీంపట్నం, మార్చి 21 ( నగరనిజం ) :** మంద లింగం మరణించడం ఎంతో బాధాకరమని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అల్లంపల్లి నర్సింహ అన్నారు. యాచారం మండలం మాల్ గ్రామానికి చెందిన మంద లింగం గత కొంత కాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ శనివారం మృతి చెందాడు. ఈ మేరకు శనివారం విషయం తెలుసుకున్న సీపీఐ (ఎం) మండల కార్యదర్శి అల్లంపల్లి నర్సింహ ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మంద లింగం మరణం ఎంతో దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. ఆయన లేరనే వాస్తవాన్ని జీర్ణించుకోలేకపోతున్నానని అన్నారు. మంద లింగం సీపీఎం , ఎస్ఎఫ్ఐ, ఎమ్మార్పీఎస్, ప్రజా సంఘాల్లో ఎంతో చురుగ్గా పనిచేసేవాడని తెలిపారు. తెలంగాణ భూముల పరిరక్షణ సమితి కోశాధికారిగా ఉంటూ ప్రభుత్వం భూములను కాపాడటంలో ఎంతో కీలకంగా వ్యవహరించారని పేర్కొన్నారు. అన్యాక్రాంతమైన భూములను పరిరక్షించడంలో మంద లింగం చేసిన కృషి మరువలేనిధని కొనియాడారు. మంద లింగం సేవలు ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన మృతి దళిత ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన మృతి కుటుంబ సభ్యులకు ఎంతగానో శోకసంద్రం మిగిలించిందన్నారు. ఆయన పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన యొక్క కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, మంద మహేష్, జంగయ్య, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన వాసవి బంధన్ గ్లోబల్ ఫౌండేషన్






**ఎల్బీనగర్, మార్చి 21 (నగర నిజం):** వాసవి బంధన్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కర్మన్‌ఘాట్‌లోని శ్రీ లక్ష్మి కన్వెన్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ చైర్మన్ మేడ నరేష్ ఆధ్వర్యం వహించగా, డాక్టర్ నారాయణస్వామి ముఖ్య పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ సెక్రటరీ డాక్టర్ నారాయణ స్వామి, గ్లోబల్ ట్రెజరర్ గ్రాంధీ సతీష్, వైస్ ప్రెసిడెంట్ నాగేష్ కమలాపురం, గ్లోబల్ ప్రెసిడెంట్ విజయలక్ష్మి నీల, వనిత విభాగ్ నాయకులు కలకొండ వసంతి, శివ నీరజ తదితరులు పాల్గొన్నారు. నూతన కమిటీ ఏర్పాటుతో ఈ వేడుకలను మరింత వైభవంగా నిర్వహించారు. మేడ నరేష్ మాట్లాడుతూ, తమ ఫౌండేషన్ ద్వారా గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మరింత సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కోవిడ్ సమయంలో పేదలకు రేషన్ సరుకులు అందించడం, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు సహాయం చేయడం వంటి సేవలను గుర్తుచేశారు. సమాజంలో మరిన్ని సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామని పేర్కొన్నారు. డాక్టర్ నారాయణస్వామి మాట్లాడుతూ, ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగిందన్నారు. ముఖ్యంగా నిర్వహించిన “తంబోలా గేమ్స్” ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని, విజేతలకు బహుమతులు అందజేసినట్లు తెలిపారు. మహిళలు తమ హక్కులు, బాధ్యతలపై చర్చించుకోవడం కార్యక్రమానికి మరింత ప్రాముఖ్యత నిచ్చిందన్నారు. ఈ వేడుకల్లో సినీ నటి అక్కినేని అమల అవార్డులను అందజేయడం విశేషంగా నిలిచింది. వేలాది మంది మహిళలు, నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE